# సూర్య ప్రజ్ఞ

www.suryaa.com

suryaapragnamagazine@gmail.com






## కరెంట్ అఫైర్స్


బుధవారం 26 ఫిబ్రవరి 2025


పేజీలు 8

APPSC
గ్రూప్-2
మెయిన్స్

# పేపర్లు ఎలా ఉన్నాయి..?

## Intermediate Model Papers ★ Commerce ★ Economics




ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

## ఉద్యోగ సమాచారం

- BOB లో 518 ఉద్యోగాలు
- యూనియన్‌బ్యాంక్‌లో 2691 ఉద్యోగాలు
- పోస్టల్‌శాఖలో 21,413 ఉద్యోగాలు

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్

# పేపర్లు ఎలా ఉన్నాయి..? హైయస్ట్ స్కోర్ ఎంత..?

**ఎట్టకేలకు గ్రూపు-2 మెయిన్స్ పరీక్షను పెట్టేశారు. విపరీతమయిన గందరగోళ పరిస్థితుల మధ్య ఒక గవర్నమెంట్ సర్వీసుకు ఉద్యోగార్థులు పరీక్షలు రాయవలసి వచ్చింది. ఇక్కడ కారణాలు మీకు, నాకు కూడా తెలుసు. అయినా ఈ ఆర్టికల్ ప్రధాన ఉద్దేశ్యం పేపర్‌ల ప్రామాణికత గురించి చర్చించటం. ఈ ప్రామాణికత చర్చ వల్ల పోటీలో మనం ఎక్కడున్నామో తెలుసుకోవచ్చును.**

**ఆంధ్రప్రదేశ్ చరిత్ర :**

ఈ పేపర్ రాసే వారందరూ దాదాపుగా ఊపిరి పీల్చుకున్నారు. పేపర్ బేసిక్ లాగా కనపడుతున్నా, అడిగిన ప్రశ్నలలో కన్‌ఫ్యూజన్ ఎక్కువగా ఉంది. సాధ్యమయినంతవరకు వచ్చినవన్నీ ప్రత్యక్ష ప్రశ్నలే కావటం విశేషం. మ్యాచింగ్‌లు ఇచ్చారు. వీటిలో కూడా ప్రామాణికత అంతగా లేదు. రెండింటికి జవాబులు తెలిస్తే మిగిలినవి రెండు అంచనా వేసి పెట్టేవిలాగానే ఉన్నాయి. బి.ఎ. డిగ్రీ కళాశాలల్లో హిస్టరీ క్వశ్చన్ పేపర్‌లో ఉండే మ్యాచింగ్ ప్రశ్నలను ఈ ప్రశ్నలు పోలి ఉన్నాయి. ఒక్క ఏడు లేదా ఏనిమిది ప్రశ్నలు మాత్రం నెగిటివ్ మార్కు ఉన్న దృష్ట్యా వాటి జోలికి దాదాపుగా మనవాళ్ళు ఎవరూ జవాబులు గుర్తించే సాహసం చేయలేదు. ఇది మంచి పద్ధతి.

ఇక శాతవాహనులకు కాకతీయులకు మధ్య వైవాహిక బంధం ఉన్నదా? అని అడిగిన ప్రశ్న సగటు ఉద్యోగార్థిని విచిత్రానికి విస్మయానికి గురిచేసింది. అక్కడ కూడా తేదీలలో పొంతన లేనట్లుగా అనిపిస్తుంది. ముఖ్యంగా నెలలు కూడా ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు వందేమాతర ఉద్యమం కాలం నాటి సంఘటనలను దృష్టిలో ఉంచుకొని వాటి తేదీలను వరుసగా గుర్తించండి? అని అడిగారు. కానీ వాటి సంవత్సరాలు సరిగ్గా ఉన్నా నెలలు తేడా ఉన్నాయి. ఇలానే ఆధునిక ఆంధ్రుల చరిత్రలో కొన్నింటికి సంబంధించి క్రొనాలజీ అడిగారు. ఇందులో వెరైటీ ఏంటంటే ఒక రెండు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు నుండి, మరో రెండు ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు నుండి సంఘటనలు తీసుకొని వాటిని కాల క్రమానుగుణంగా వరుస క్రమంలో ఉంచండి అని అడిగారు. అంటే ఒకేసారి రెండు టాపిక్‌లకి సంబంధించి నాలుగు బిట్లను అడిగినారు. ఏది ఏదయినా ఆధునిక ఆంధ్రుల చరిత్రలో మనం గమనించాల్సింది ఏదో పైపైనే సబ్జక్టు అడిగినారు. నాకున్న అంచనా ప్రకారము మన ఉద్యోగార్థులు రాసిన దానిని బట్టి 70 బిట్ల వరకు చేసి రావచ్చు. ఒక ఐదు మార్కులు నెగిటివ్ కింద పోయినప్పటికినీ.

**పాలిటీ :**

ఉద్యోగార్థుల నుండి అందుతున్న అంచనా ప్రకారము పాలిటీ కూడా పెద్దగా కఠినంగా లేదు. బేసిక్ పాలిటీ అడిగారు. ఇందులో కూడా ఎక్కువగా అడిగిన ప్రశ్నలు రాజ్యాంగపు ప్రాథమిక అంశాలపైనే టచ్ చేయడం జరిగింది. ఇందులో కూడా ప్రశ్నాపత్రం అడిగిన విధానము చూస్తే ఇంచుమించుగా సరైనది, లేదా కాదు మరియు ప్రత్యక్ష ప్రశ్నలను అడగడం జరిగింది. అలానే పాలిటీలో కూడా కొన్ని ప్రశ్నలలో క్రోనాలజీ అడగడం జరిగింది. అలానే పాలిటీలో జనరల్



నాలెడ్జికి చెందిన ప్రశ్నలు కూడా అడిగారు. ఎ.పి. హిస్టరీ పేపర్ అయినా, పాలిటీ పేపర్ అయినా ఒకరకంగా సింపుల్‌గానే అడిగినారు.

అందుకనే నేను తరచుగా చెపుతుంటాను. గ్రూప్-2 మెయిన్స్‌లో పేపర్-1 స్కోరింగ్ పేపర్. కనుకనే 140 దాకా కూడా మార్కులు తెచ్చుకోవచ్చు. సరే 140 కాదు 130 అన్నా సాధించాలి కదా! ఇప్పుడు మీ విజయాన్ని డిసైడ్ చేసేది, మరియు మిమ్ములను ఎక్కువ స్కోరింగ్ దిశగా పంపేది పేపర్ -1 అని మరువకండి. ఇటు ఎ.పి. హిస్టరీలోనూ, పాలిటీ విభాగంలోనూ ఎసర్టేషన్ & రీజనింగ్ ప్రశ్నలను ఎక్కువగా అడిగారు. పాలిటీ విభాగంలో కూడా 70 మార్కుల వరకు పెట్టవచ్చు. అయితే నెగిటివ్ మార్కులు జోలికి వెళ్ళకుండా ఉండాలి. అలా అయితేనే అత్యధిక స్కోరు పొందగలము.

**సైన్స్ & టెక్నాలజీ :**

థ్యాంక్ గాడ్. బతికిపోయాము. ఎందుకంటే మొదటి చాప్టర్ కన్నా మిగిలిన నాలుగు చాప్టర్‌ల నుండే అత్యధిక ప్రశ్నలు వచ్చినాయి. ముఖ్యంగా పర్యావరణ సంబంధిత అంశాలు ఎక్కువగా అడగడం జరిగింది.

ఒకవేళ సైన్స్ & టెక్నాలజీలో మొదటి ఛాప్టర్‌ని ఎక్కువగా స్ట్రెస్ చేసి ఉంటే మనకి చుక్కలు కనబడేవి. సైన్స్ & టెక్నాలజీలో ఎక్కువగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై ప్రశ్నలు అడిగారు. ఈ విభాగంలో అడిగిన ప్రశ్నలు కూడా అత్యధికంగా డైరెక్టు ప్రశ్నలే. కాకపోతే సైన్స్ & టెక్నాలజీ ప్రశ్నలలో అక్కడ కూడా లేటెస్ట్ ట్రెండ్‌ను బట్టి ప్రశ్నలు వచ్చాయి. ఉదాహరణకు డిజిటల్ అరెస్టు అంటే ఏమిటి? ఇలాంటి ప్రశ్నలకు ఉదాహరణగా చెప్పుకోవచ్చును. ఏది ఏమయినా సైన్స్ స్టడీ బ్యాక్‌గ్రౌండ్ లేని వారు కూడా జవాబులు చక్కగా పెట్టే విధముగా సైన్స్ & టెక్నాలజీ విభాగంలో ప్రశ్నలు అడిగారు. ఈ భూమిపై మనం మనుగడ సాగించాలంటే పర్యావరణ హితం అవసరమని ఈ 75 ప్రశ్నలు చాటి చెప్తాయి. దీనిలో 65 ప్రశ్నల వరకు కూడా జవాబులు గుర్తించామని, నెగిటివ్ మార్కుల దృష్టికి వెళ్ళడం జరగలేదని ఉద్యోగార్థులంటున్నారు.

**ఎకానమీ :**

గ్రూప్-2మెయిన్స్‌కి సంబంధించిన పేపర్లన్నింటి కన్నా కొద్దో గొప్పో అందరికీ టఫ్ అనిపించిన పేపర్ ఎకానమి. నిజానికి గ్రూప్-2 మెయిన్స్‌లో ఎకానమీ సిలబస్ చాలా చాలా పెద్దది. దీనివల్లే ఈ పేపర్‌లో ఎన్ని మార్కులు సాధించగలరో ఉద్యోగార్థులు చెప్పటానికి చేసే ప్రయత్నంలో వారి నిజాయినీ కనపడుతుంది. ఎకానమీలో ఎక్కువగా సబ్జెక్టివ్ అడిగినారు. అలానే రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికె) మరియు అమరావతి నిధులు వంటి ట్రెండింగ్ ప్రశ్నలు కూడా అడిగారు. ఇంకా మారకరేట్లు, పారిశ్రామిక తీర్మానాలు గురించి కూడా అడిగినారు. నిజానికి మీరు ఎకానమీలో అత్యధిక మార్కులను సాధించగలుగుతారంటే మీరు సబ్జెక్ట్ లోతులను చవిచూసినట్టే. ఎకానమీ పేపర్ పై అందరూ చెపుతున్న మాట మిగిలిన మూడు పేపర్లతో పోలిస్తే టఫ్‌గానే ఉన్నది.

మొత్తంగా నాలుగు పేపర్లను ఒక అంచనా వేస్తే ఎకానమీ తప్ప మిగిలిన పేపర్లు చాలామంది బాగానే ఆన్సర్‌లు చేసారు. ఈ గ్రూప్-2 మెయిన్స్‌లో విచిత్రం ఏంటంటే చదివిన వారు మరియు ఒక మాదిరిగా చదివిన వారు ఇంకా లోతయిన సబ్జెక్టును మథించిన వారు అందరూ ఒకే తీరున కట్టబడినారు. బోలెడంత సబ్జెక్టు చదవడం జరిగింది. కానీ పేపర్లు (ఎకానమీ మినహా) ఇలా పూర్తిగా తక్కువ స్థాయిలో ఇవ్వటం అనేది పలువురిని బాధించింది. ఎగ్జాంకి ముందు జరిగిన అస్తవ్యస్థ పరిస్థితుల కన్నా ఈ పెయిన్ గొప్పదేమీ కాదు. ఈ ఆర్టికల్‌ని నేను రాస్తున్నపుడు ఒక ఏస్పిరెంట్ నాకు ఫోన్ చేసి సార్ నేను ప్రశ్నాపత్రాల సిరీస్‌ని తప్పుగా బబుల్ చేసి వచ్చాను అన్నారు. ఎందుకలా చేసారు? అని అడిగాను. అడిగితే, సార్ సడన్‌గా ఎగ్జాం ఉంది అనేసరికి బస్సులో కూర్చోటానికి సీటు లేక స్టూలుపై కూర్చొని రాత్రంతా ప్రయాణం చేసాను. కళ్ళు మసక మసకగా ఉండి ఒక సిరీస్ రుద్దబోయి మరో సీరిస్ కోడ్ రుద్దేశాను సార్ అంటూ ఆ ఏస్పిరెంట్ మాట్లాడుతుంటే ఆమె జీర బోయిన కంఠం నుండి వస్తున్న మాటలలోని వణుకుని గమనించా. నేను కూడా బాధ పడ్డాను. పరీక్ష నిర్వహించాల్సిన పద్ధతి ఇదేనా అని.....



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**ఏపీపీఎస్సీ గ్రూపు-2 మెయిన్స్ పేపర్ -1 Key**

1)2, 2)3, 3)2, 4)4, 5)3, 6)2, 7)4, 8)3,
9)4, 10)1, 11)1, 12)3, 13)2, 14)2, 15)3,
16)3, 17)4, 18)1, 19)4, 20)3, 21)3,
22)4, 23)2, 24)2, 25)4, 26)2, 27)2,
28)3, 29)4, 30)2, 31)4, 32)2, 33)3,
34)2, 35)4, 36)1, 37)2, 38)1, 39)1,
40)1, 41)4, 42)2, 43)2, 44)3, 45)3,
46)1, 47)3, 48)1, 49)3, 50)1, 51)2,
52)4, 53)3, 54)2, 55)4, 56)1, 57)1,
58)1, 59)1, 60)1, 61)4, 62)2, 63)3,
64)1, 65)2, 66)4, 67)3, 68)1, 69)4,
70)1, 71)3, 72)4, 73)4, 74)4, 75)3,
76)1, 77)2, 78)3, 79)1, 80)2, 81)3,
82)4, 83)1, 84)3, 85)4, 86)3, 87)2,
88)1, 89)1, 90)4, 91)3, 92)2, 93)3,
94)1, 95)4, 96)2, 97)2, 98)4, 99)1,
100)3, 101)1, 102)2, 103)4, 104)1,
105)3, 106)2, 107)3, 108)2, 109)2,
110)1, 111)1, 112)2, 113)2, 114)1,
115)1, 116)2, 117)4, 118)1, 119)3,
120)4, 121)1, 122)4, 123)1, 124)1,
125)2, 126)3, 127)3, 128)4, 129)1,
130)1, 131)2, 132)1, 133)1, 134)1,
135)4, 136)3, 137)1, 138)1, 139)1,
140)2, 141)4, 142)1, 143)2, 144)2,
145)3, 146)2, 147)1, 148)3, 149)4,
150)3

**ఏపీపీఎస్సీ గ్రూపు-2 మెయిన్స్ పేపర్ -2 Key**

1)3, 2)1, 3)1, 4)4, 5)2, 6)3, 7)3, 8)4,
9)4, 10)3, 11)2, 12)3, 13)4, 14)2, 15)2,
16)3, 17)1, 18)2, 19)2, 20)3, 21)2,
22)4, 23)1, 24)4, 25)4, 26)4, 27)4,
28)3, 29)1, 30)1. 31)3, 32)3, 33)1,
34)3, 35)4, 36)3, 37)1, 38)1, 39)1,
40)4, 41)3, 42)4, 43)3, 44)1, 45)4,
46)1, 47)2, 48)1, 49)3, 50)3, 51)3,
52)2, 53)1, 54)1, 55)3, 56)3, 57)1,
58)1, 59)1, 60)3, 61)1, 62)2, 63)2,
64)4, 65)1, 66)2, 67)2, 68)3, 69)4,
70)2, 71)2, 72)2, 73)4, 74)4, 75)4,
76)2, 77)3, 78)2, 79)4, 80)1, 81)3,
82)4, 83)3, 84)1, 85)2, 86)4, 87)1,
88)2, 89)2, 90)1, 91)2, 92)2, 93)1,
94)3, 95)4, 96)1, 97)2, 98)4, 99)2,
100)2, 101)4, 102)2, 103)2, 104)3,
105)2, 106)4, 107)1, 108)1, 109)2,
110)2, 111)1, 112)2, 113)2, 114)4,
115)3, 116)1, 117)1, 118)2, 119)2,
120)3, 121)2, 122)1, 123)2, 124)2,
125)2, 126)3, 127)3, 128)3, 129)2,
130)4, 131)3, 132)2, 133)4, 134)4,
135)2, 136)2, 137)3, 138)1, 139)4,
140)1, 141)2, 142)1, 143)2, 144)4,
145)1, 146)4, 147)2, 148)1, 149)2,
150)3

# TG Intermediate Model Question Papers

# COMMERCE



## Commerce
## Inter 1st Year

**Time : 3 Hrs** **Marks : 100M**

### Part - 1 (50 Marks)

### SECTION - A

I. Answer any two of the following questions not exceeding 40 lines each. 2x10=20

1. Define partnership. Explain merits and demerits.
2. Explain Joint stock company characteristics.
3. What is Business Finance. Explain need and Significance.

### SECTION - B

II. Answer any four of the following questions not exceeding 20 Lines each. 4x5=20

4. Define business Explain it's features.
5. Write any five features of Sole Proprietorship.
6. Write any five features of Joint Hindu Family Business.
7. Define MNC. Explain four advantages.
8. Write the differences between shares and Debentures.
9. Define e-business and Explain nature and scope of e-business.

### SECTION - C

10. Profession.
11. Co-operative Society.
12. What is Government Company
13. What is MOA
14. Fixed Capital.
15. MSMES
16. FDI
17. What is short term finance.

### PART - II (50 Marks)

### SECTION - D

IV. Answer the following question 1x20=20M

18. From the following Trial Balance, Prepare Shiva and Company for the year ending 31-03-2024

Trial Balance

| Debit Balance | Amount | Credit Balance | Amount |
|---|---|---|---|
| Opening Stock | 1,000 | Sales | 20,000 |
| Cash in hand | 6,000 | Purchases Returns | 800 |
| Cash at Bank | 1,500 | Capital | 40,000 |
| Purchases | 11,000 | Creditors | 4,250 |
| Wages | 3,000 | Discount | 800 |
| Sales Returns | 1,000 | | |
| Carriage Inwards | 1,000 | | |
| Carriage Outwards | 500 | | |
| Patents | 17,000 | | |
| Salaries | 1,300 | | |
| Insurance | 800 | | |
| Drawings | 1,000 | | |
| Debtors | 12,000 | | |
| Discount | 1,350 | | |
| Printing of Stationary | 1,400 | | |
| Machinary | 6,000 | | |
| | 65,850 | | 65,850 |

Adjustments :
1) Closing Stock : Rs. 2,100
2) Outstanding Salaries : Rs. 600
3) Depreciation on Machinery : 10%
4) Bad Debts : Rs. 500
5) Prepaid Insurance Rs. 500

### SECTION - E

V. Answer any one of the following questions 1x10=10M

19. Prepare a three-column cash book from the following Particulars :

| 2024 March | | Rs. |
|---|---|---|
| 1. | Cash in Hand | 10,000 |
| | Cash at Bank | 15,000 |
| 5. | Cash sales | 900 |
| 7. | Issued Cheque to Sai | 1,800 |
| | Discount allowed | 200 |
| 8. | Received cash from Uma | 1,850 |
| | Discount allowed | 150 |
| 14. | Cash withdraw from bank for office use | 550 |
| 18. | Salaries paid by cheque | 400 |
| 22. | Cash Purchases | 600 |
| 29. | Cash Deposited into Bank | 1,000 |

20. Prepare a bank Reconciliation statement of M/s. Madhavi Traders and find the balance as per the passbook as on 31-12-2013.
 i). Cashbook balance as on 31-12-2013 is Rs. 50,000
 ii). Cheques amounting to Rs. 25,000/- issued on 25-12-2013 were presented for payment on 05-01-2014.
 iii) A cheque for Rs. 20,000/- deposited on 21-12-2013 was returned dishonoured on 08-01-2014.
 iv) Interest on investment Rs. 1,500/- was collected and credited by bank, but no entry - is in the cash book.
 v) Bank Charges debited in Passbook only Rs. 120/-

### SECTION - F

VI. Answer any two of the following Questions : 2x5=10M

21. Explain the different types of accounts along with their debit, Credit rules.
22. Prepare Venu account from the following :

| 2024, February | | Rs. |
|---|---|---|
| 1. | Amount due from Venu | 18,000 |
| 4. | Goods sold to Venu | 11,000 |
| 12. | Goods returned by Venu | 4,000 |
| 16. | Cash received from Venu | 3,000 |
| 22. | Received Cheque from Venu | 6,000 |
| 28. | Venu account settled with 10% discount | |

23. Enter the following in purchases book and purchase returns book.

| 2024, July | | Rs. |
|---|---|---|
| 1. | Purchased goods from Mohan Rao | 18,000 |
| 5. | Purchased goods from Ram | 16,000 |
| 10. | Purchased goods from Ravi Shankar | 15,000 |
| 12. | Returned Goods to Rajesh | 6,000 |
| 15. | Purchased goods from Hari Priya | 14,000 |
| 20. | Goods returned to Sai | 3,000 |

24. Explain types of Errors.

### SECTION - G

VII. Answer any five of the following Quesitons. 5x2=10M

25. What is accounting
26. Explain the concept of money measurement.
27. Journalize the following in the book of Mr. Jayath.

| 2024 March | | Rs. |
|---|---|---|
| 1. | Started Business with Capital | 30,000 |
| 2. | Purchased goods for cash | 20,000 |
| 4. | Purchased goods for credit from Mr. Kamal | 15,000 |
| | Sold goods on credit to Raghu | 5,000 |

28. What is contra entry?
29. Record the opening entry from the following particulars as on.

1st April 2024

| Particulars | Rs. |
|---|---|
| Cash in hand | 14,000 |
| Furniture | 15,000 |
| Bank Overdraft | 6,000 |
| Sundry Debtors | 21,000 |
| Bill payable | 4,000 |

30. Bank Reconciliation Statement.
31. Prepare a Tribal Balance of Supreeth from the following balance as on 31-12-2024.

| Particulars | Amount | Particulars | Amount. |
|---|---|---|---|
| Opening Stock | 1,000 | Purchases | 2,000 |
| Sales | 3,000 | Debtors | 2,000 |
| Creditors | 1,000 | | |
| Salaries | 500 | | |
| Cash | 1,000 | | |
| Capital | 2,500 | | |

32. Define the term Drawings.




**G. CHIRANJEEVI RAO**
**Sr. Faculty, Hanuma Konda**


### జేఈఈ మెయిన్ పేపర్ 2 ఫలితాలు

బీఆర్క్/ బీప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జనవరి 30వ తేదీన నిర్వహించిన జేఈఈ మెయిన్ పేపర్ 2 పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఫిబ్రవరి 15న ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు 22వ తేదీన ఫైనల్ కీ విడుదల చేశారు. తాజాగా ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు.

అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ https://examinationservices.nic.in/resultservices/JEEMAIN2025S1P2/Login



- దేశవ్యాప్తంగా జనవరి 30వ తేదీన జరిగిన జేఈఈ మెయిన్ పేపర్ 2 పరీక్షకు బీఆర్క్ విభాగం నుంచి 44,144 మంది, బీ ప్లానింగ్ విభాగం నుంచి 18,596 మంది విద్యార్థులు హాజరయ్యారు.
- తాజాగా విడుదలైన ఫలితాల్లో బీఆర్క్ విభాగంలో మహారాష్ట్రకు చెందిన నీల్ సందేశ్ అనే విద్యార్థి 100 పర్సంటైల్ సాధించాడు.
- బీ- ప్లానింగ్ విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన సునిధి సింగ్ 100 పర్సంటైల్ సాధించారు.
- తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది 99కి పైగా పర్సంటైల్ సాధించారు.

**ఫిబ్రవరి 25 వరకు జేఈఈ మెయిన్ సెషన్ 2 దరఖాస్తులు :**

జేఈఈ మెయిన్ సెషన్ 2కు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. విద్యార్థులు మరింత మెరుగైన స్కోరు కోసం జేఈఈ మెయిన్ సెషన్2కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 25వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. జేఈఈ మెయిన్ సెషన్ 2 పరీక్ష ఏప్రిల్ 1 నుంచి 8 మధ్య తేదీల్లో నిర్వహించనున్నారు. అనంతరం రెండు సెషన్లలో ఉత్తమ స్కోర్ పరిగణలోకి తీసుకుంటారు. ఈ రెండు సెషన్ల నుంచి 2.5 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్షకు హాజరయ్యే అవకాశం కల్పిస్తారు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

FEBRUARY 2025

**బయో ఆసియా-2025 సదస్సు**

- సరికొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు ఉద్దేశించిన అంతర్జాతీయ వేదిక 'బయో ఆసియా-2025' హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఈ నెల 25, 26 తేదీల్లో జరగనుంది.
- తెలంగాణ ప్రభుత్వం రెండు రోజులపాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు దాదాపు 50 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధులు హాజరవుతారు.
- సదస్సులో ప్రధానంగా జీవవైద్య(లైఫ్ సైన్సెస్), ఆరోగ్యం(హెల్త్ కేర్), ఔషధ(ఫార్మా) రంగాల్లో పురోభివృద్ధిపై ఇష్టాగోష్ఠిలు జరగనున్నాయి..
- ఆరోగ్య రంగంలో ఏఐతో వచ్చిన మార్పులు, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తును నిర్దేశించే కొత్త ఆవిష్కరణలు, గ్లోబల్ బయో ఎకానమీ బలోపేతం, ఆయా రంగాల్లో పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు ఔత్సాహిక సంస్థలు, నిపుణులను బయో ఆసియా సదస్సు ప్రోత్సహిస్తుంది. బయో ఫార్మాస్యూటికల్స్, డిజిటల్ హెల్త్, వైద్య పరికరాలు, అధునాతన చికిత్స విధానాలు, అత్యాధునిక వైద్యం, ఆరోగ్య సంరక్షణ విధానాలు, వాటి పురోభివృద్ధిపై చర్చిస్తారు.

**దేశీయ పర్యాటకుల ఆకర్షణలో- ఏపీది 4వ స్థానం**

- 2023లో రాష్ట్రంలో 25.47 కోట్ల మంది పర్యటించారని 2023 ఏడాది గణాంకాలలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
- దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న మొదటి పది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉంది
- మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ ఉండగా రెండో స్థానంలో తమిళనాడు, మూడో స్థానంలో కర్ణాటక, ఐదో స్థానంలో రాజస్థాన్ ఉన్నాయి.
- 2022తో పోలిస్తే 2023లో ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ పర్యాటకుల సంఖ్య పెరిగింది. దీని ప్రకారం.. 2022లో 19.27 కోట్ల మంది రాష్ట్రంలో పర్యటించగా 2023లో 25.47 కోట్ల మంది పర్యటించారు.
- 2022 కన్నా 2023లో 6.2 కోట్ల మంది పెరిగారు. ఇక 2023లో దేశీయ పర్యాటకులను ఆకర్షించిన టాప్ పది రాష్ట్రాల్లోనే 86.11 శాతం మంది ఉండగా మిగతా రాష్ట్రాల్లో కేవలం 13.89 శాతమే ఉన్నట్లు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.
- నోట్:2023లో దేశీయ పర్యాటకులను ఆకర్షించిన టాప్ పది రాష్ట్రాల్లో గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, బిహార్ కూడా ఉన్నాయి




**మారిషస్ స్వాతంత్ర్య వేడుకలకు ప్రధాని మోదీ**

- మార్చి 12వ తేదీన జరిగే మారిషస్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రధాని మోదీ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు.
- మారిషస్ ప్రధానమంత్రి రాం గులామ్ జాతీయ అసెంబ్లీలో ఈ విషయం ప్రకటించారు.
- మారిషస్ 57వ స్వాతంత్ర్య దినం సందర్భంగా జరిగే జాతీయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ అదేశంలో పర్యటించనున్నారు.

**కమలా హారిస్ కు ప్రతిష్ఠాత్మక పురస్కారం**

- అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. '
- నేషనల్ అసోసియేషన్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ కలర్డ్ పీపుల్' (ఎన్ఏఏసీపీ) ఇచ్చే ఛైర్మన్స్ అవార్డును లాస్ ఏంజెలిస్‌లో ఆమె స్వీకరించారు.

**దిల్లీలో ఐరాస మహిళా శాంతి పరిరక్షకుల సదస్సు**

- ఐరాస సంస్థల్లో సేవలు అందిస్తున్న మహిళా శాంతి పరిరక్షకుల సేవలను ప్రస్తుతించడమే లక్ష్యంగా దిల్లీలో ఫిబ్రవరి24, 25, తేదీలోఈ సదస్సు జరగనుంది.
- దక్షిణార్థ గోళం నుంచి ఐరాసకు బలగాలను సమకూర్చుతున్న 35 దేశాలకు చెందిన మహిళా శాంతి పరిరక్షకులు ఈ సదస్సులో పాల్గొననున్నారు.
- భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ కీలకోపన్యాసం చేస్తారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కేంద్రం(సీయూఎన్పీకే), భారత రక్షణ మంత్రిత్వ శాఖల సహకారంతో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఈఏ) ఈ సదస్సు నిర్వహిస్తోంది..

**ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శిగా శక్తికాంత దాస్**

- ప్రధాని మోదీ రెండో ముఖ్య కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్, 1980వ బ్యాచ్ తమిళనాడు కేడర్ ఐఏఎస్అధికారి శక్తికాంత్ దాస్ నియమితులయ్యారు.
- ప్రస్తుతం ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శిగా పి.కె.మిశ్రా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు అదనంగా శక్తికాంత దాస్ సేవలందిస్తారు. వీరిద్దరూ ప్రధాన మంత్రి కార్యాలయ పరిపాలనా వ్యవహారాలను చూస్తారు.
- నోట్:శక్తికాంత దాస్ పెద్దనోట్ల రద్దు సమయంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేశారు.
- తర్వాత 15వ ఆర్థిక సంఘం సభ్యుడిగా, జీ20లో భారత్ తరపున షెర్పాగా సేవలందించారు.
- 2018 డిసెంబరు 12 నుంచి 2024 డిసెంబరు 10 వరకు ఆర్బీఐ గవర్నర్ గా పనిచేశారు..

**టైమ్ 'విమెన్ ఆఫ్ ది ఇయర్' జాబితాలో భారత మహిళ**

- మెరుగైన సమాజం కోసం కృషి చేస్తున్న అసాధారణ నాయకులను గౌరవించేందుకు టైమ్ మ్యాగజైన్ ఈ ఏడాది ఎంపిక చేసిన 'మిమెన్ ఆఫ్ ది ఇయర్-2025' జాబితాలో భారతీయ జీవ శాస్త్రవేత్త, వన్యప్రాణి సంరక్షకురాలు పూర్ణిమా దేవి బర్మన్ చోటు పొందారు.
- 13 మంది మహిళలతో టైమ్ మ్యాగజైన్ ఈ జాబితా రూపొందించగా, అందులో పూర్ణిమాదేవి ఒక్కరే భారతీయ మహిళ కావడం విశేషం.

నోట్: అస్సాంలో గ్రేటర్ అడ్డంటర్ అనే జాతి కొంగల సంరక్షణకు పూర్ణిమ ఎంతో కృషి చేశారు..

N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle



## బ్యాంక్ ఆఫ్ బరోడాలో 518 పోస్టుల భర్తీ

బ్యాంక్ ఆఫ్ బరోడా రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 518 ఖాళీలను భర్తీ చేయనుంది. పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏ, సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 11 దరఖాస్తులకు చివరితేది. అభ్యర్థులు నోటిఫికేషన్ చెక్ చేసుకోవడానికి, పూర్తి వివరాలు తెలుసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://www.bankof baro da.inచూడొొచ్చు.

**భర్తీ చేయనున్న పోస్టులు :**

సీనియర్ మేనేజర్, మేనేజర్- డెవలపర్ ఫుల్‌స్టాక్, ఆఫీస్- డెవలపర్, సీనియర్ మేనేజర్, ఆఫీసర్- క్లౌడ్ ఇంజినీర్, ఆఫీసర్- ఏఐ ఇంజినీర్, మేనేజర్- ఏఐ ఇంజినీర్, సీనియర్ మేనేజర్ ఏఐ ఇంజినీర్, ఆఫీసర్ ఏపీఐ డెవలపర్, మేనేజర్ ఏపీఐ డెవలపర్, మేనేజర్-నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, సీనియర్ మేనేజర్ డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్ తదితర పోస్టులు ఉన్నాయి.

**ముఖ్యమైన సమాచారం :**

**మొత్తం ఖాళీల సంఖ్య: 518**

**అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంసీఏ, సీఏ, సీఎఫ్ఏ, ఎంబీఏలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** పోస్ట్ గ్రేడ్- ఎంఎంజీ/ ఎస్-3 పోస్టులకు 27 నుంచి 37 ఏళ్లు, ఎంఎంజీ/ ఎస్-2 పోస్టులకు 24 నుంచి 34 ఏళ్లు, జేఎంజీ/ ఎస్-1 పోస్టులకు 22 నుంచి 32 ఏళ్లు, ఎస్ఎంజీ/ ఎస్-4 పోస్టులకు 33 నుంచి 43 ఏళ్లు ఉండాలి.

**జీతం:** నెలకు పోస్ట్ గ్రేడ్- జేఎంజీ/ ఎస్-1 పోస్టులకు రూ.48,480, ఎంఎంజీ/ ఎస్-2 పోస్టులకు రూ.64,820, ఎంఎంజీ/ ఎస్-3 పోస్టులకు రూ.85,920, ఎస్ఎంజీ/ ఎస్-4 పోస్టులకు రూ.1,02,300 ఉంటుంది.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.600, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ. 100.

**ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 11, 2025

## యూనియన్ బ్యాంక్‌లో 2691 ఖాళీలు..

ముంబైలోని యూనియన్ బ్యాంక్ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ ప్రకటన ద్వారా 2691 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనుంది. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 5 దరఖాస్తులకు చివరితేదీగా నిర్ణయించారు. అభ్యర్థులు నోటిఫికేషన్, పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

అప్రెంటిస్ ఖాళీలు : 2691

**రాష్ట్రాల వారిగా అప్రెంటిస్ ఖాళీలు :**

తెలంగాణ- 304
ఆంధ్రప్రదేశ్- 549
కర్ణాటక- 305
తమిళనాడు- 122
కేరళ- 118
ఒడిశా- 53
మహారాష్ట్ర- 296



ఇతర ముఖ్యమైన సమాచారం :

**అర్హత:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీలో ఉత్తీర్ణత ఉండాలి.

**వయోపరిమితి:** 2025 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి 20 నుంచి 28 ఏళ్లు ఉండాలి. రిజర్వేషన్ల ఆధారంగా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**స్టైపెండ్:** ఎంపికైన వారికి నెలకు రూ.15,000 ఉంటుంది.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఈ ఖాళీలకు ఎంపిక చేయనున్నారు.

**దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 5, 2025

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల ఫలితాలు**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ 2024-25 సబ్-ఇన్స్పెక్టర్ ఇన్ ఢిల్లీ పోలీస్, CAPF పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ ఫలితాలను SSC అధికారిక వెబ్‌సైట్ www.ssc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

**ఫలితాల వివరాలు**

ఫలితాల ప్రకారం SSC CPO PET/PST 2024 రౌండ్‌లో 85,614 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్టు చేయబడ్డారు. వీరిలో మొత్తం 24,190 మంది అభ్యర్థులు తదుపరి రౌండ్‌కి అర్హత సాధించారు. ఇప్పటి వరకు అర్హత సాధించిన అభ్యర్థులలో 1,954 మంది మహిళలు, 22,236 మంది పురుషులు ఉన్నారు. 59 మంది అభ్యర్థుల ఫలితాలు విత్‌హెల్డ్‌లో ఉన్నాయి.

# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజి



### రిప్రొడక్షన్ ఇన్ ప్లాంట్స్

**1. కవచ రహిత అండాలకు ఏ రెండవ సరైన ఉదాహరణలు?**
ఎ. లొరాంథస్ బి. ఆస్టరేసి
సి. ఒపన్షియా డి. బెలనోఫోరా
1. ఎ,బి 2. బి,సి
3. బి,డి 4. ఎ,డి

**2. మొక్కల కాండాల పై ఉబ్బెత్తు భాగాలు నుండి ఏర్పడనివి?**
1. ఆకులు 2. వేర్లు
3. శాఖాలు 4. పుష్పాలు

**3. 'కోరకీభవనం' అనే శాఖీయ ప్రత్యుత్పత్తి విధానం వీటిలో దేనిలో కనిపిస్తుంది?**
1. మందార 2. వైరస్
3. గులాబీ 4. ఈస్ట్

**4. కింది వాటిలో ఏ విత్తనాలు నీటిని శోషించి ఉబ్బుతాయి?**
1. వరి 2. బఠాణీ
3. గోధుమ 4. జొన్న

**5. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
1. మల్లె, జాజి – వికసించే సమయం రాత్రి
2. చామంతి, గన్నేరు – రంగుల పుష్పాలు
3. తామర, సూర్యకాంతం – వికసించే సమయం రాత్రి
4. మల్లె, విరజాజి – తెలుపు, సువాసన

**6. 'ఇకేబొనా' అనే మాట కిందివాటిలో దేనికి సంబంధించినది?**
1. పత్రాల అందమైన అమరిక
2. వేరుదుంపల అమరిక
3. ఫలాల అందమైన అమరిక
4. పువ్వుల అందమైన అమరిక

**7. జిలేబీలను తయారుచేసేటపుడు రుచి కోసం జిలేబీ పిండిలో దేన్ని కలుపుతారు?**
1. రైజోపస్ 2. రైజోబియం
3. ఈస్ట్ 4. లాక్టోబాసిల్లస్

**8. కిందివాటిలో ఏ ఫల పరిశీలనలో అది నిజఫలం కాదని తెలుస్తుంది?**
1. ఆపిల్ 2. జీడి మామిడి
3. టమోట 4. 1,2

**9. పత్రాల ద్వారా శాఖీయోత్పత్తి జరిపే మొక్కలకు ఉదాహరణ?**
1. కరివేపాకు 2. బంగాళదుంప
3. రణపాల 4. మామిడి

**10. ద్వికక్షియుత పరాగకోశంలో ఉండే పుప్పొడి గదుల సంఖ్య?**
1. రెండు 2. ఆరు
3. నాలుగు
4. ఒకటి మాత్రమే


**11. పరాగకోశంలో ద్వికేంద్రిక స్థితి కలిగిన కణాలు?**
1. టమోట 2. బాహ్యచర్మం
3. ఎండోథీషియం 4. పైవన్నీ

**12. టెరిస్‌లో సంయోగ బీజం రకం?**
1. సమ సంయోగ బీజం
2. విషమ సంయోగం
3. అసమ సంయోగ బీజం
4. ఇవేవీ కావు

**13. సూక్ష్మ సిద్ధ బీజ చతుష్కంలోని కణాల స్థితి?**
1. ఏకస్థితిక 2. ద్వయస్థితిక
3. త్రయాస్థితిక 4. బహుస్థితిక

**14. కింది వారిలో ఏ శాస్త్రవేత్త పునరుత్పత్తిపై పరిశోధన చేసారు?**
1. ప్లేటో 2. థియోప్రాస్టస్
3. జగదీష్ చంద్రబోస్
4. సోక్రటీస్

**15. ఒక వివృత బీజ మొక్కల్లోని క్రోమోజోముల సంఖ్య 32 ఉంటే ఆ మొక్కలోని సూక్ష్మ సిద్ధబీజ మాతృకణాలు, పరాగకోశం, సిద్ధ బీజాల్లో క్రోమోజోముల సంఖ్యలు వరుసగా?**
1. 16, 16, 32 2. 32,32,32
3. 32,16,16 4. 32,32,16




**16. కేశగుచ్ఛం కలిగిన విత్తనాలు ఉన్న కుటుంబం**
1. ఫాబేసి 2. సిసాల్పినేసి
3. ఆస్టరేసి 4. లిల్లిమేసి

**17. ఒక విద్యార్థి తన పరిసరాల్లోని ఒక ద్విలింగ పుష్పాన్ని పరిశీలించినపుడు ఆ పుష్ప పరాగ రేణువులు అదే పుష్ప ఒక నిర్మాణాన్ని చేరడాన్ని గమనించాడు. అయితే అవి చేరిన నిర్మాణం, ఆ రకానికి పేరు?**
1. కీలం, పరాగ విసర్గం
2. కీలాగ్రం, పరాగ, పరపరాగ సంపర్కం
3. అండాశయం, పరాగ సంపర్కం
4. కీలాగ్రం, ఆత్మపరాగ సంపర్కం

**18. సూక్ష్మ సిద్ధ బీజాల్లో ఎక్సెస్ అనేది**
1. వ్యాధి జనకం 2. వ్యాధి కారకం
3. వ్యాధి నిరోధకం 4. ఇవేవీ కావు.

**19. విద్యార్థి ఒక పుష్ప పరిశీలనలో రక్షక, ఆకర్షక పత్రావళి మాత్రమే ఉండటాన్ని గమనించాడు. అటువంటి పుష్పం?**
1. ద్విలింగ పుష్పం
2. అసంపూర్ణ పుష్పం
3. సంపూర్ణ పుష్పం
4. ఏకలింగ పుష్పం

**20. పురుష సంయోగ బీజ ద్వితీయ అభివృద్ధి కిందివాటిలో దేనిపై జరుగుతుంది?**
1. అండం 2. కీలం
3. కీలాగ్రం 4. పరాగనాళం

**21. స్పోరోపొలెనిన్‌కు సంబంధించిన పదార్థం?**
1. మెగ్నీషియం 2. నైట్రోజన్
3. ఫాస్పరస్ 4. అమ్మోనియా

**22. టపెటమ్ అనేది కిందివాటిలో దేనిలో భాగం?**
1. అండకోశం 2. అండం
3. పరాగకోశం 4. ఫలం

**23. చింతకాయ విత్తనం పగలగొడితే రెండు భాగాలుగా ఏర్పడేవి?**
1. అండాలు
2. స్త్రీ బీజ కణాలు 3. బీజ దళాలు
4. సహకణాలు

**24. ఫలదీకరణం పూర్తి అయిన తర్వాత ఫలం, విత్తనాలు ఏర్పరిచే పుష్ప నిర్మాణాలు వరుసగా**
1. రక్షక పత్రాలు, ఆకర్షక పత్రాలు
2. కేసరాలు, అండకోశం
3. అండం, అండాశయం
4. అండాశయం, అండాలు

**25. తగినంత నీరు, గాలితో పాటు కింద ఇచ్చిన ఏ కారకం సహకరిస్తే విత్తనం మొలకెత్తుతుంది?**
1. కాంతి 2. ఖనిజ లవణాలు
3. ఉష్ణోగ్రత 4. పైవన్నీ

**26. శాఖీయ ప్రత్యుత్పత్తికి సంబంధించి సరైన జత?**
1. వేర్ల ద్వారా – గులాబీ
2. శాఖల ద్వారా – మందార
3. ఆకుల ద్వారా – కరివేపాకు
4. కాండం ద్వారా– వేప

**27. కిందివాటిలో ఏ రెండు కుటుంబాల్లో పరాగ రేణువు నుండి ఒకటి కంటే ఎక్కువ వరాగ నాళాలు వృద్ధి చెందుతాయి?**
ఎ. లెగుమినేసి బి. కుకుర్బిటేసి
సి. మాల్వేసి డి. యుఫర్బిమేసి
1. ఎ,బి 2. బి,సి
3. సి,డి 4. ఎ,డి

**28. కిందివాటిలో అండకోశానికి సంబంధించినది?**
1. ప్రతిపాదక కణం
2. ద్వితీయ కేంద్రకం 3. పరాగకోశం
4. సహాయకణం

**29. పుష్పాల వివిధ రంగుల విధికి సరిపోయే అంశం?**
ఎ. పుష్పాలను ఎండిపోకుండా చూడటం
బి. పుష్పాల తాజాదనాన్ని పెంచడం
సి. ఫలాల రంగుకు తోడ్పడటం
డి. పరాగ సంవర్కం కోసం కీటకాలను ఆకర్షించడం.
1. ఎ,బి 2. బి,సి
3. డి మాత్రమే 4. బి మాత్రమే

**30. కణుపుతో కూడిన గులాబీ లేదా సంపెంగ మొక్క యొక్క కత్తిరించిన కొమ ్ర భాగాన్ని .......... అంటారు?**
1. కణుపు 2. ప్రత్యుత్పత్తి
3. కోరకం 4. ఛేదనం

**జవాబులు :**
1)4, 2)2, 3)4, 4)2, 5)3, 6)4, 7)3, 8)4, 9)3, 10)3, 11)1, 12)3, 13)1, 14)2, 15)4, 16)3, 17)4, 18)1, 19)2, 20)3, 21)2, 22)3, 23)3, 24)4, 25)3, 26)2, 27)2, 28)3, 29)3, 30)4



D.SaiSree Reddy
Content Writer

## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

### యూజీసీ నెట్ 2024 డిసెంబర్ ఫలితాలు విడుదల

యూజీసీ నెట్ డిసెంబర్ 2024 పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు ఉపయోగపడే యూజీసీ నెట్ డిసెంబర్ 2024 పరీక్షలను ఈ ఏడాది (2025) జనవరి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫైనల్ ఆన్సర్ కీ, రిజల్ట్, స్కోర్ కార్డ్ తదితర వివరాలను యూజీసీ అధికారిక వెబ్‌సైట్ https://ugcnet.nta.ac.in/ లో ఉంచారు.

యూజీసీ నెట్ పరీక్షకు 6.49 లక్షల మంది హాజయ్యారు. జేఆర్ఎఫ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కోసం 5,158 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్, PhDఅడ్మిషన్‌కు 48,161 మంది.. కేవలం Ph.D. కోసం 1,14,445 క్వాలిఫై అయ్యారు.

యూజీసీ నెట్ కనీస అర్హత మార్కులు :
యూజీసీ నెట్ పరీక్షలో 3 కేటగిరీల అభ్యర్థులు (జేఆర్ఎఫ్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్, పీహెచ్‌డీ) ఉత్తీర్ణత సాధించాలంటే.. తాము రాసిన పేపర్లలో కనీస అర్హత మార్కులు సాధించాలి. జనరల్ కేటగిరీ అభ్యర్థులు రెండు పేపర్లలో కలిపి 40 శాతం మార్కులు, రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు 35 శాతం మార్కులు పొందాలి. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు (జేఆర్ఎఫ్) ఎంపికైతే ప్రముఖ రీసెర్చ్ లేబొరేటరీల్లో 3 సంవత్సరాల పాటు జూనియర్ రీసెర్చ్ ఫెలోగా పనిచేసే అవకాశం లభిస్తుంది. నెలకు రూ.31 వేలు చొప్పున ఫెలోషిప్ అందుతుంది.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JULY

(గత సంచిక తరువాయి.....)

**107. ఇటీవల వార్తల్లో కనిపించే నేషనల్ మిషన్ ఆన్ కల్చరల్ మ్యాపింగ్ (NMCM) పథకం ఏ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతుంది?**

1. ఆర్థిక మంత్రిత్వ శాఖ
2. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
3. రక్షణ మంత్రిత్వ శాఖ
4. వ్యవసాయ మంత్రిత్వ శాఖ

**108. ఇటీవల వార్తల్లో చూసిన MSME-TEAM ఇనిషియేటివ్ యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**

1. రుణాలు పొందడంలో MSMEలకు సహాయం చేయడానికి
2. ప్లాట్‌ఫారమ్‌లో ఐదు లక్షల MSMEలను ఆన్‌బోర్డ్ చేయడానికి
3. ఉద్యోగులకు శిక్షణ అందించడానికి
4. MSMEల కోసం కొత్త మార్కెటింగ్ వ్యూహాలను అభివృద్ధి చేయడానికి

**109. ఇటీవల వార్తల్లో కనిపించే కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం (CBAM) ఏ సంస్థకు సంబంధించినది?**

1. యూరోపియన్ యూనియన్
2. ASEAN
3. NATO
4. ప్రపంచ బ్యాంకు

**110. ఇటీవల వార్తల్లో పేర్కొన్న డిజిటల్ పోస్టల్ ఇండెక్స్ నంబర్ (DIGIPIN) యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**

1. కొత్త పోస్టల్ కోడ్ వ్యవస్థను రూపొందించడానికి
2. సాంప్రదాయ చిరునామాలను QR కోడ్‌లతో భర్తీ చేయడానికి
3. కొత్త మెయిల్ సార్టింగ్ సిస్టమ్‌ని అమలు చేయడానికి
4. భారతదేశంలో ప్రామాణీకరించబడిన, జియో-కోడెడ్ అడ్రసింగ్ సిస్టమ్‌ను స్థాపించడానికి

**111. భారతదేశంలో ఏ రోజును కార్గిల్ విజయ్ దివస్‌గా పాటిస్తారు?**

1. 25 జూలై  2. 26 జూలై
3. 27 జూలై  4. 28 జూలై

**112 . బహుళజాతి సంయుక్త సైనిక వ్యాయామం ఖాన్ క్వెస్ట్ 2024 యొక్క 21వ ఎడిషన్‌ను ఏ దేశం నిర్వహిస్తుంది?**

1. చైనా  2. భారతదేశం
3. మంగోలియా  4. జపాన్

**113 . ఇటీవల, దేశంలోని 500వ కమ్యూనిటీ రేడియో స్టేషన్ ఎక్కడ ప్రారంభించబడింది?**

1. షిల్లాంగ్  2. ఐజ్వాల్
3. కోహిమా  4. గాంగ్టక్

**114 . ఇటీవల, ఏ షిప్‌యార్డ్ దేశీయంగా నిర్మించిన మొట్టమొదటి తల్వార్ క్లాస్ ఫ్రిగేట్ 'త్రిపుట్'ను ప్రారంభించింది?**

1. కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (CSL)
2. మజాగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (MDL)
3. హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్
4. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (GSL)

**115 . ఇటీవల వార్తల్లో చూసిన NPS వాత్సల్య పథకం' యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**

1. గిరిజన కుటుంబాలకు ఆరోగ్య బీమా కల్పించడం
2. విద్యార్థులకు ఉన్నత విద్య కోసం విద్యా రుణాలను అందించడం
3. తల్లిదండ్రులు మరియు సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్తు ఆర్థిక అవసరాల కోసం ప్లాన్ చేయడంలో సహాయపడటం?
4. తల్లిదండ్రుల పదవీ విరమణ కోసం ప్లాన్ చేయడానికి

**116 ఇటీవల, 14వ తూర్పు ఆసియా సమ్మిట్ విదేశాంగ మంత్రుల సమావేశం (EAS FMM) ఎక్కడ జరిగింది?**

1. బీజింగ్, చైనా
2. వియంటియాన్, లావో PDR
3. న్యూఢిల్లీ, భారతదేశం
4. జకార్తా, ఇండోనేషియా

**117. ఇటీవల వార్తల్లో పేర్కొన్న 'గ్రీనియం' అంటే ఏమిటి?**

1. అన్ని రకాల బాండ్లపై చెల్లించిన ప్రీమియం
2. గ్రీన్ బాండ్లను జారీ చేయడానికి అదనపు ఖర్చు
3. గ్రీన్ బాండ్ యొక్క జారీ చేసే వ్యక్తి పొదుపు అనుబంధ కూపన్ చెల్లింపుపై తెలుసుకుంటారు
4. పైవేవీ లేవు




**118. ఇటీవల, పరిశోధకులు భారతదేశంలోని ఏ ప్రాంతంలో 'మాగ్నెటోఫాసిల్స్'ను గుర్తించారు?**

1. లడఖ్  2. అస్సాం
3. మణిపూర్  4. గుజరాత్

**119. ఏ మంత్రిత్వ శాఖ ఇటీవల సిమ్స్ 2.0 అప్‌గ్రేడ్ చేసిన స్టీల్ దిగుమతి మానిటరింగ్ సిస్టమ్‌ను ప్రారంభించింది?**

1. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
2. విద్యుత్ మంత్రిత్వ శాఖ
3. ఉక్కు మంత్రిత్వ శాఖ
4. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ

**120. ఫైనాన్సింగ్ మిటిగేషన్ మరియు అడాప్టేషన్ ప్రాజెక్ట్‌ల కోసం గ్రీన్ క్లైమేట్ ఫండ్ నుండి ఇటీవల ఏ సంస్థ $ 215.6 మీ నిధుల ఆమోదం పొందింది?**

1. SIDBI  2. నాబార్డ్
3. FCI  4. BHEL

**121. ఇటీవల, పురాతన వస్తువుల అక్రమ రవాణాను నిరోధించడానికి మరియు అరికట్టడానికి భారతదేశం ఏ దేశంతో 'సాంస్కృతిక ఆస్తి ఒప్పందం'పై సంతకం చేసింది?**

1. USA  2. రష్యా
3. చైనా  4. జపాన్

**122. ఇటీవల, ఏ దేశం తన మొట్టమొదటి క్లైమేట్ చేంజ్ యాక్ట్‌ను ఆమోదించింది, ఇది పెద్ద గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు పరిమితులను నిర్దేశించే ఒక భారీ చట్టం?**

1. ఆఫ్ఘనిస్తాన్  2. మయన్మార్
3. దక్షిణాఫ్రికా  4. బంగ్లాదేశ్

**123. భారతదేశం యొక్క మొట్టమొదటి సమగ్ర వ్యవసాయ-ఎగుమతి సౌకర్యం ఇటీవల ఏ నౌకాశ్రయం కోసం ఆమోదించబడింది?**

1. కొచ్చిన్ పోర్ట్
2. జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్
3. దీనదయాళ్ పోర్ట్
4. మంగళూరు పోర్ట్

**124. ఇటీవల తైవాన్, ఫిలిప్పీన్స్ మరియు ఆగ్నేయ చైనాలోని కొన్ని ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించిన టైఫూన్ పేరు ఏమిటి?**

1. టైఫూన్ థెల్మా
2. టైఫూన్ గేమి  3. టైఫూన్ ఈవ్
4. టైఫూన్ బారిజత్

**125. ఇటీవల, ఏ దేశం 2024-25 కోసం ఆసియా విపత్తు సంసిద్ధత కేంద్రం (APDC) అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టింది?**

1. భారతదేశం  2. ఇండోనేషియా
3. థాయిలాండ్  4. రష్యా

**126 . ప్రతి సంవత్సరం ఏ రోజును 'అంతర్జాతీయ పులుల దినోత్సవం'గా పాటిస్తారు?**

1. 27 జూలై  2. 28 జూలై
3. 29 జూలై  4. 30 జూలై

**127. ఏ ఆగ్నేయాసియా దేశం ఇటీవల అయోధ్య రాముడిపై స్టాంపుతో కూడిన ప్రత్యేక స్టాంపు సెట్‌ను విడుదల చేసింది?**

1. లావోస్  2. కంబోడియా
3. థాయిలాండ్  4. సింగపూర్

**128. ఇటీవల, పారిస్‌లో కాంస్యంతో షూటింగ్‌లో ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళ ఎవరు?**

1. వేదిక శర్మ  2. మను భాకర్
3. అంజలి భగవత్  4. మనీషా కీర్

**129 . ఇటీవల, ఏ దేశం తమ మొదటి మహిళల ఆసియా కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది?**

1. చైనా  2. భారతదేశం
3. శ్రీలంక  4. బంగ్లాదేశ

**130. ఇటీవల వార్తల్లో కనిపించే ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (IDSP) యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?**

1. ఉచిత ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి
2. వికేంద్రీకృత ప్రయోగశాల ఆధారిత IT-ప్రారంభించబడిన వ్యాధి నిఘా వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు నిర్వహించడానికి
3. టీకా కార్యక్రమాలను ప్రోత్సహించడానికి
4. అరుదైన వ్యాధులపై వైద్య పరిశోధనలు చేసేందుకు

**131 ఇటీవల వార్తల్లో కనిపించే డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (DAC) యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?**

1. అంతర్జాతీయ రక్షణ సహకారాన్ని ప్రోత్సహించడానికి
2. సాయుధ బలగాల యొక్క ఆమోదించబడిన అవసరాలను త్వరితగతిన కొనుగోలు చేయడానికి?
3. సైనిక శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షించడానికి
4. రక్షణ పరిశోధన, అభివృద్ధిని నిర్వహించడానికి

**132. ఇటీవల, ఇంగ్లీష్ ఛానల్‌ను దాటిన ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన పారా స్విమ్మర్‌గా ఏ భారతీయుడు నిలిచాడు?**

1. నిరంజన్ ముకుందన్
2. రిమో సాహా  3. సత్యేంద్ర సింగ్
4. జియా రాయ్

**133. ఇటీవల, డయాబెటాలజీలో చేసిన కృషికి గాను ఏ కేంద్ర మంత్రి "జీవితకాల సాఫల్య పురస్కారం" అందుకున్నారు?**

1. అన్నపూర్ణా దేవి
2. జగత్ ప్రకాష్  3. జితేంద్ర సింగ్
4. నిరంతర్ కుమార్ సింగ్

**134. రీసెర్చ్ యాక్సెస్ కోసం ఇటీవల ఏ డిపార్ట్‌మెంట్ 'వన్ డీఏఈ వన్ సబ్‌స్క్రిప్షన్' కార్యక్రమాన్ని ప్రారంభించింది?**

1. వాణిజ్య విభాగం
2. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ
3. విద్యా శాఖ
4. డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్

**135. పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడానికి ఇటీవల ఏ మంత్రిత్వ శాఖ 'ఐడియాస్ 4 లైఫ్ ఇనిషియేటివ్'ను ప్రారంభించింది?**

1. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
2. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
3. పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
4. రక్షణ మంత్రిత్వ శాఖ

**జవాబులు :**

| | | | |
|---|---|---|---|
| 107)2 | 108)2 | 109)1 | 110)4 |
| 111)2 | 112)3 | 113)2 | 114)4 |
| 115)3 | 116)2 | 117)3 | 118)1 |
| 119)3 | 120)1 | 121)1 | 122)3 |
| 123)2 | 124)2 | 125)1 | 126)3 |
| 127)1 | 128)2 | 129)3 | 130)2 |
| 131)2 | 132)4 | 133)3 | 134)2 |
| 135)3 | | | |

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



# AP Intermediate Model Question Papers

# ECONOMICS



## JUNIOR INTER MODEL QUESTION PAPER

## ECONOMICS - I

**Section - A**

Answer any THREE. Each question carries 10 Marks.

3 x10 =30 Marks

1. Explain the concept of Effective Demand with the help of the diagram.
2. Explain the "Law of Returns to Scale" with suitable diagram?.
3. What is National Income? Explain various components of National Income.
4. Explain the Economics of Large Scale production.
5. What is Perfect market? Explain how price is determined under Perfect Competition.

**Section - B**

Answer any EIGHT. Each question carries 5 Marks.

8x5 = 40 Marks

6. Explain the relationship between Average cost and Marginal Cost?
7. What is Monopoly? Explain the features Monopoly.
8. Explain the types of Markets.
9. What are the sources of Public Revenue?
10. What are the functions of Money?
11. Explain the difference between the Economics and Statistics.
12. Explain the Circular flow of income with suitable diagram.
13.. Why does demand curve slope downwards from left to right?
14. Explain the types of Price Elasticity of demand.
15. List out the properties of indifference curve.
16. What are the determinants of supply?
17. Explain the various types of Utility.

**Section - C**

Answer any FIFTEEN. Each question carries 2 Marks.

15x2 = 30 Marks.

18. Production function
19. Precapita income
20. Price Discrimination
21. Opportunity Cost
22. Laissez-faire
23. JB Says law of market
24. Liquidity
25. Capital
26. Equilibrium Price
27. Quasi Rent
28. Transfer Earnings
29. Duopoly
30. Gross Interest
31. Disposable Income
32. Intermediatary Goods
33. Wealth
34. Cardinal Utility
35. Giffen Goods
36. Pie Diagram
37. Define Mode with Example

## SENIOR INTER MODEL QUESTION PAPER

## ECONOMICS - II

**Section - A**

Answer any THREE. Each question carries 10 Marks.

3 x10 =30 Marks

1. Explain the features of Indian Economic System?
2. What are the causes for rapid population growth in India? Mention prevention steps for it.
3. What are the causes for low productivity in agriculture in India? Suggest some measures to improve it.
4. Define Small Scale Industry. Explain the importance of Small Scale industries in Indian Economy. What are the problems faced by Small Scale Industries?
5. What are the Remedial measures in rapid growth of population?



**Section - B**

Answer any EIGHT. Each question carries 5 Marks.

8x5 = 40 Marks

6. Explain the aims of 12th Five Year Plan.
7. What is Tertiary Sector? Write about importance of Tertiary Sector in India.
8. Explain the causes of Regional Imbalances in Andhra Pradesh.
9. Explain the Components of Environment.
10. Explain the Welfare Programmes in Andhra Pradesh.
11. What are the indicators of Economic development?
12. Mention the features of W.T.O
13.Explain the causes for Unemployment in India.
14. Explain any five causes for inequalities in the distribution of Income and Wealth.
15. Mention the reasons for failure of Cooperative Farming.
16. Explain the Role of NABARD in the field of agriculture and Rural credit.
17. Critically examine the industrial policy resolution - 1991.

**Section - C**

Answer any FIFTEEN. Each question carries 2 Marks.

15x2 = 30 Marks.

18. Economic Development
19. Human Capital
20. Urbanization
21. TRIMS
22. Rythu Bazar
23. Agmark
24. Percapita income
25. Industrial Estate
26. Bio Diversity
27. Planning Commission
28. Fragmentation of land Holdings
29. Range
30. Janani Suraksha Yojana
31. LIC
32. Balanced Reginal Development
33. TRIPS - TRIMS
34. Ecology
35. Soil Erosin
36. NITI Ayog
37. Infrastructural facilities

## Junior Inter Economics Imp Questions

**10 Marks Questions:**

1. Explain various methods of measurement (computation) of National Income? (, March-2015)
2. Explain the different forms of Price Elasticity of Demand. (May.2011)
3. Describe the Internal and External Economies?
4. Critically examine the law of variable proportions?(May-2013, March-2015)
5. Explain the law of returns to scale? (March-2012, March-2013)
6. Explain the classifications of Markets? (March-2012)
7. What is perfect Market? Explain how Price is determined under Perfect Market? (March-2011, May.2012, March-2013)
8. What is Monopoly? Explain how price determination under Monopoly.
9. Explain the Keynesian theory of Employment? (March-2013, May-2013, March-2015)
10. Explain law of Diminishing Marginal Utility? (Mar.2011, May-13, March-2015)
11. Explain law of Equi Marginal Utility? (June-2010)

**5 Marks Questions :**

1. Explain Law of Demand and exceptions to the Law of Demand? (May-2013, Mar.-2015)
2. Why does a Demand curve has a negative slope? (March-2010, March-2013, May-13)
3. Distinguish between 'Micro' and 'Macro' Economics. (March-2015)
4. Explain the Robbin's definition of Economics.
5. What is Utility? Explain various types of Utility? (June-2010, May-2012, March-2013)
6. Explain the factors that determine Demand? (March-2010, March.2012, May.2012)
7. What are the factors determining Elasticity of Demand? (March-2011)
8. Describe Income and Cross Elasticity of Demand.
9. What is National Income? Explain various components of National Income? (Jun.2010)
10. Characteristic features of monopolistic competition.
11. Compare Perfect Competition and Monopoly.
12. What are the factors that determine the factor prices.
13. Explain the Ricardian theory of EconomicRent? March-2012, May2012)
14. Explain the factors determing Real Wages? (Mar.2013, May.13)
15. "Supply creates its own demand". Comment on the statement. (May-2011, March-2015)
16. List out various items of Public Expenditure.
17. Define the causes of Inflation.
18. State any three major functions of Central Bank.
19. Explain the difficulties of Barter System.
20. Explain the functions of Money ? (Mar.-2011, May-2011, Mar.2012, May. 2012, Mar.-13)
21. Explain various kinds of deposits accepted by Commercial Banks? (June-2010)

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 17 - ఫిబ్రవరి 23**

- ఉమ్మడి పాకిస్థాన్ 1971లో విడిపోయిన తర్వాత మొదటిసారి పాక్, బంగ్లాదేశ్‌ల మధ్య అధికారికంగా ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలు పునః ప్రారంభమయ్యాయి.
- హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థ మాజీ చీఫ్ హసన్ నస్రల్లా అంత్యక్రియలు ఫిబ్రవరి 23న జరిగాయి.
- ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం ఇస్తే దానికి బదులుగా తక్షణం తన అధ్యక్ష పదవిని వదలుకుంటానని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు
- అమెరికాకు చెందిన ఫిగర్ ఏఐ అనే సంస్థ 'హెలిక్స్' పేరుతో సరికొత్త రోబోను ఆవిష్కరించింది. ఈ రోబో మనుషుల్లా ఆలోచించగలదు.
- టైమ్ మ్యాగజైన్ ఈ ఏడాది ఎంపిక చేసిన 'విమెన్ ఆఫ్ ది ఇయర్-2025' 13 మంది జాబితాలో భారతీయ జీవ శాస్త్రవేత్త, వన్యప్రాణి సంరక్షకురాలు పూర్ణిమా దేవి బర్మన్ ఉన్నారు. అస్సాంలో గ్రేటర్ అడ్జుటంట్ అనే జాతి కొంగల సంరక్షణకు పూర్ణిమ కృషి చేశారు.
- దక్షిణకొరియాలో నటి కిమ్ సే-రాన్ మృతిచెందింది.
- హైడ్రోజన్ బెలూన్ పేలి మంటలు వ్యాపించటంతో నేపాల్ ఉప ప్రధాని బిష్ణుపౌడెల్‌కు గాయాలయ్యాయి.
- భారత ప్రధాని మోదీ తనకు అన్నయ్య, గురువు లాంటి వారని భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే అన్నారు.
- మారిషస్ జాతీయ దినోత్సవానికి గౌరవ అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారు.
- అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన స్టార్టప్ కంపెనీ అలెఫ్ ఏరోనాటిక్స్ ఎలాంటి రెక్కలు లేకుండానే గాల్లోకి ఎగిరే 'మోడల్ జీరో' కార్ తయారుచేసింది. ఈ కారును 110 మైళ్లు గాలిలో, 200 మైళ్లు రోడ్డుపై ప్రయాణించగలదు.
- ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్ ప్రమాణం చేశారు.
- అంతరిక్షంలో గతితప్పి దూసుకొస్తున్న '2024 వైఆర్4' అనే గ్రహశకలం భూమిని ఢీకొనే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తమౌతోంది.
- టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ రెప్యుటేషన్ ర్యాంకింగ్స్- 2025లో అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ మొదటి ర్యాంకును నిలబెట్టుకుంది.

## రాష్ట్రీయం

**ఫిబ్రవరి 17 - ఫిబ్రవరి 23**

- 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను హైదరాబాద్‌లోనే నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఉత్సవంలో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి.
- తెలంగాణలో అతిపెద్ద ఆలయంగా ప్రసిద్ధి చెందిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వర్ణ విమాన గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. యాదగురిగుట్ట స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు, గోపురం వైశాల్యం 10,759 చదరపు అడుగులు. (తిరుమల గోపురం 33 అడుగులు) .
- విద్యుదుత్పత్తిలో ఏపీజెన్కో రికార్డు స్థాయిలో 241.523 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసింది.
- ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలో సత్తెమ్మతల్లి తీర్థం వైభవంగా మొదలైంది.
- చాంపియన్స్ ట్రోఫీలో పాక్ నిర్దేశించిన 242 పరుగుల లక్ష్యాన్ని భారత్ 42.3 ఓవర్లలోనే పూర్తిచేసి విజయం సాధించింది. కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. వన్డేలలో కోహ్లీ 14వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు.






## జాతీయం

**ఫిబ్రవరి 17 - ఫిబ్రవరి 23**

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 100వ రాకెట్ ప్రయోగం పూర్తి చేయడం గర్వకారణంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ప్రధాని ఇస్రో, ఏఐ రంగాలపై ప్రధానంగా చర్చించారు.
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకురాలు, మాజీ సీఎం అతిషి ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు.
- ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రిన్సిపల్ సెక్రెటరీగా నియమితులయ్యారు.
- పుదుచ్చేరిలోని మనకుల వినయగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థి విశ్వ రాజ్‌కుమార్(20) ప్రపంచ జ్ఞాపకశక్తి లీగ్ ఛాపింయన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు.
- వరకట్న వేధింపుల నిషేధ చట్టంగా పేరొందిన ఐపీసీ సెక్షన్ 498ఏకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సెక్షన్ కింద నేరం రుజువు చేసేందుకు భర్త వరకట్నం డిమాండ్ చేయాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. వివాహిత పట్ల ఏ రకంగా క్రూరత్వం చూపినా ఈ చట్టం వర్తిస్తుందని పేర్కొన్నది. 'ఏ రకమైన క్రూరత్వం చూపించినా లేదా



వరకట్నం డిమాండ్ చేసినా ఐపీసీ సెక్షన్ 498ఏ వర్తిస్తుంది. శిక్షార్హమైన నేరం అవుతుంది' అని ధర్మాసనం స్పష్టం చేసింది. 'మానసికంగా లేదా శారీరకంగా హాని తలపెట్టేందుకు ఉద్దేశపూర్వకంగా ప్రవర్తించినా (క్లాజ్-ఏ) లేదా మహిళ, ఆమె కుటుంబాన్ని చట్టవిరుద్ధమైన డిమాండ్‌ను నెరవేర్చమని వేధించినా(క్లాజ్-బీ) సెక్షన్ 498ఏ వర్తిస్తుంది' అని పేర్కొన్నది.
- విదేశాల్లో ఎంబీబీఎస్ చదివి, అనంతరం భారత్‌లో ప్రాక్టీస్ చేయాలనుకునే విద్యార్థులకు నీట్-యూజీ పరీక్షలో అర్హత తప్పనిసరని సుప్రీం కోర్టు తీర్పు లో స్పష్టంచేసింది.
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా రాంలీలా మైదానంలోప్రమాణ స్వీకారం చేశారు.
- హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందని పేర్కొంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది
- ప్రపంచవ్యాప్త ఉత్తమ ఉన్నత విద్యాసంస్థల జాబితాలో భారత్‌కు చెందిన నాలుగు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్‌ఈ) వరల్డ్ రెప్యుటేషన్ ర్యాంకింగ్స్- 2025లో భారత్‌లో ఐఐఎస్‌సీ బెంగళూరు మొదటి, ఐఐటీ ఢిల్లీ రెండు, ఐఐటీ మద్రాస్ మూడు, శిక్ష ఓ అనుసంధాన్ నాలుగో ర్యాంకు పొందాయి.
- 26వ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి చార్జ్ తీసుకున్నారు.
- ఈజిప్ట్ అంబాసిడర్‌గా సురేశ్ కె రెడ్డిని నియమించారు.
- పేరు ఎంపిక చేసుకోవడం లేదా మార్చుకోవడం భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కని అలహాబాద్ హైకోర్టు తీర్పును వెలువరించింది.
- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే నేత జయలలితకు చెందిన అక్రమ ఆస్తులను కర్ణాటక ప్రభుత్వం తమిళనాడుకు అప్పగించింది.
- జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాలో 60 కోట్లకు పైగా భక్తులు పుణ్య స్నానాలు చేశారని యూపీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.

---

## విద్య, ఉద్యోగ సమాచారం

# 10వ తరగతి అర్హతతో.. 21,413 ప్రభుత్వ ఉద్యోగాలు

భారత ప్రభుత్వ పోస్టల్ శాఖ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ , అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్, గ్రామీణ డాక్ సేవక్ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ ప్రకటన ద్వారా వివిధ పోస్టల్ సర్కిళ్లలో మొత్తం 21,413 ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 1215పోస్టులు ఉండగా, తెలంగాణలో 519 పోస్టులు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు ఖాళీల వివరాలు, దరఖాస్తు చేసుకోవడానికి IndiaPost అధికారిక వెబ్‌సైట్ https://indiapostgdsonline. gov.in/ చూడొచ్చు.

**విద్యార్హత:**


గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులతో 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి. స్థానిక భాష తప్పనిసరి సబ్జెక్టుగా చదివి ఉండాలి. అంటే ఏపీ, తెలంగాణ అభ్యర్థులు తెలుగు సబ్జెక్టు 10వ తరగతి వరకు చదవాలి.

**వయోపరిమితి:**

18 నుండి 40 సంవత్సరాలు (ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వుడు తరగతుల వారికి గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది).

**వేతనం**

బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌కు నెలకు రూ.18,500 , అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌కు రూ.16,000, గ్రామీణ డాక్ సేవక్‌కు రూ.15,000 ప్రారంభ వేతనం ఉంటుంది. వీటితో పాటు ప్రోత్సాహకాలు లభిస్తాయి.




**ఎంపిక విధానం**

అభ్యర్థులు 10వ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎలాంటి పరీక్ష ఉండదు.

**ఉద్యోగ బాధ్యతలు:**

1. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్

- బ్రాంచ్ పోస్టాఫీసులో రోజువారీ పోస్టల్ కార్యకలాపాలను నిర్వహించడం.
- ఇండియా పోస్ట్, IPPB సేవల మార్కెటింగ్ మరియు ప్రచారం, మెయిల్ రవాణా, డెలివరీని నిర్వహించడం.

**2. అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్**

**ఉద్యోగ బాధ్యతలు:**

- వివిధ పోస్టల్, ఆర్థిక కార్యకలాపాల్లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (BPM) కి సహాయం చేయడం.

మెయిల్ మరియు IPPB లావాదేవీల డోర్ స్టెప్ డెలివరీ.

- స్టాంపులు, స్టేషనరీ మరియు ఇతర పోస్టల్ సేవలను సేల్ చేయడం.పోస్టల్ ఉత్పత్తుల మార్కెటింగ్, ప్రచారం చేయడం.

**3. డాక్ సేవక్** ఉద్యోగ బాధ్యతలు:

- మెయిల్ మరియు పార్శిల్స్ డెలివరీ చేయడం.
- IPPB డిపాజిట్లు, విత్‌డ్రా, ఇతర లావాదేవీలను నిర్వహించడం.
- పోస్టాఫీసు కార్యకలాపాల్లో సహాయం చేయడం.
- కటాయించిన పోస్టాఫీసు పరిధిలో నివసించాలి.

**ముఖ్యమైన తేదీలు :**

- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం : ఫిబ్రవరి 10, 2025
- దరఖాస్తులకు చివరితేది: మార్చి 3, 3035
- దరఖాస్తు సవరణ తేదీలు: మార్చి 6 నుంచి 8 వరకు.

**దరఖాస్తు విధానం:**

- అభ్యర్థులు https://indiapostgdsonline. cept. gov.in/ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు సమర్పణకు ముందు వన్-టైమ్ రిజిస్ట్రేషన్ అవసరం.
- అవసరమైన సర్టిఫికెట్లను స్కాన్ చేసిన కాపీలను మాత్రమే అప్‌లోడ్ చేయాలి.
- 06.03.2025 నుండి 08.03.2025 వరకు కరెక్షన్ విండో అందుబాటులో ఉంటుంది కాబట్టి అభ్యర్థులు తప్పనిసరిగా వివరాలను నిర్ధారించుకోవాలి.

**ఆర్‌పీఎస్‌ఎఫ్ పరీక్షల సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు**

రైల్వేశాఖ ఆధ్వర్యంలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు (ఆర్‌పీఎఫ్), రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ (ఆర్‌పీఎస్‌ఎఫ్) వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పరీక్షల సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను విడుదల చేసింది. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి వివరాలు పొందవచ్చు. ఈ స్లిప్పులో పరీక్ష కేంద్రం, నగరం, పరీక్ష తేదీ, సమయం, మార్గదర్శకాలు వంటి తదితర సమాచారం ఉంటుంది. అడ్మిట్ కార్డులు పరీక్షకు 4 రోజుల ముందు అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచనుంది.

**ఏపీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు - తేదీలు:**

1) ఏపీఆర్ సెట్ మే 2 నుంచి 5వ తేదీ వరకు.
2)ఏపీ ఈఏపీసెట్ (ఇంజినీరింగ్ స్ట్రీమ్)- మే 21 నుంచి 27వరకు.
3)ఏపీ ఈఏపీసెట్(అగ్రికల్చర్, ఫార్మా స్ట్రీమ్)- మే 19, 20 తేదీల్లో నిర్వహిస్తారు.
4)ఏపీఈసెట్ - మే 6వ తేదీ.
5)ఏపీఐసెట్ - 7 మే 2025
6)ఏపీలాసెట్ - 25 మే 2025
7)ఏపీపీజీఈసెట్ - 5, 7 జూన్ 2025
8)ఏపీ ఎడ్‌సెట్ - జూన్ 8
9)ఏపీపీజీసెట్ - జూన్ 9 నుంచి 13 వరకు
10)ఏపీపీఈసెట్ - జూన్ 25
11)ఏపీ ఎడ్‌సెట్ - జూన్ 8
12)ఏపీపీఈసెట్ - 25 జూన్ 2025.